అత్యున్నత బిరుదు
అంబికా దర్బార్ బత్తి
AMBICA DURBAR BATHI
PHONE 216
అంబికా కెమికల్ వర్క్స్
ఏలూరు ఆంధ్రప్రదేశ్

303450

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER KASIBHARAKA K. NAGESWARARAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతి వారం తప్పక చదువుచున్నారా?

శుభమస్తు *** విజయవాడ, శనివారం 21-2-1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 56 సంచిక 316 6 పుటలు 12 పైసలు

ప్రజాస్వామ్య, సామ్యవాద సమాజస్థాపనకు ప్రభుత్వ నిశ్చయం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశం ప్రారంభిస్తూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రకటన

పరిణామ దశలో మాజీ పాలకులకు తాత్కాలిక సౌకర్యాలు కల్పిస్తూ ఈ సమావేశంలోనే రాజభరణాల రద్దుకు బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20.

క్రమ, క్రమంగా ప్రజాస్వామ్య, సామ్యవాద సమాజ నిర్మాణానికి నిర్విరామంగా కృషి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ప్రకటించారు. మూడు మాసాలపాటు జరిగే పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు పార్లమెంటు సెంట్రల్ హాలులో సాంప్రదాయసిద్ధమైన పద్ధతిలో రాష్ట్రపతి నేడు ప్రారంభోత్సవం చేశారు.

సోషలిస్టు, ప్రజాస్వామ్య సమాజ స్థాపన లక్ష్యం చాలా కిష్టసాధ్యమైనదని, సుదూరమైనదని రాష్ట్రపతి ఒప్పుకున్నారు. అయితే సమాజంలోని దుర్బల వర్గాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారాను, అంతంత మాత్రంగా వున్న జాతి సంపదను కిష్టించి, దీక్షాయుతంగా కృషి చేసి పెంపొందించుకోడం ద్వారాను, న్యాయ సమ్మతమూ, మానవతాయుతమూ అయిన సాంఘిక వ్యవస్థ సాధనకోసం వేవేగంగా పురోగమించాలని తమ ప్రభుత్వం తీర్మానించుకొన్నదని ఆయన పేర్కొన్నారు.

రాజభరణాలను హక్కులను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నదని, ఈ మేరకు ఒక శాసనాన్ని తీసుకుని రాగలదని ఆయన తెలిపారు. మాజీ సంస్థానాధీశులు ఆర్థిక పరిస్థితుల అనుగుణంగా సరిపుచ్చుకొనడానికి తగు వ్యవధిని యివ్వడంకోసం [illegible] ఏర్పాట్లను శ్రేయోజనీయమని ప్రభుత్వం ఉద్దేశపడుతున్నదన్నారు.

దేశంలో ఆహారపరిస్థితి, వ్యాపార లావాదేవీల పరిస్థితి సంతృప్తి కరంగా వున్నదని ఇటీవల పరిస్థితికూడా మొత్తంమీద ఆదుపులో వున్నట్లు ఆయన చెప్పారు. అయితే ధరల స్థిరత్వాన్ని చూడడానికి నిరంతరం అప్రమత్తంగా వుండవలసిన అవసరం కలదన్నారు.

కొత్త పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం పారిశ్రామికాభివృద్ధిని ఇతోధికం చేయడానికి ఉద్దేశించబడినదన్నారు. అదే సమయంలో గుత్తాధిపత్య దోరణుల ఆర్థిక సంపద కేంద్రీకరణల నిరోధానికి తగు చర్యలను కల్పించడం జరిగిందని ఆయన అన్నారు.

వ్యాగన్ ప్రణాళిక త్వరలోనే తుదిరూపం సంతరించుకొని పార్లమెంటుకు అందజేయబడుతుందని, అధికోత్పత్తిని, సంపద, ఆదాయాలను చక్కగా సంపిణీ చేయడానికి ఉపాధి అవకాశాలను కల్పించడానికి ఉద్దేశించిన ప్రాధాన్యతలను ఆ ప్రణాళిక ప్రతిబింబిస్తుందని ఆయన తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల అభివృద్ధికి అనువుగా ఆర్థిక సహాయ సంస్థల విధానాలు ప్రగతి శీలకంగా పునర్వ్యవస్థీకరించడం జరిగిందన్నారు.

జాతీయ వ్యవసాయ వ్యవహారాల పరిశీలక సంఘాన్ని, చక్కెరపరిశ్రమ సమస్యల పరిశీలక సంఘాన్ని ప్రభుత్వం నియమించ నిర్ణయించినదన్నారు.

భూసంస్కరణలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వవలసిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించడం జరిగిందన్నారు.

14 బ్యాంకులను తిరిగి జాతీయంచేస్తూ ఇటీవల తెచ్చిన ఆర్డినెన్సుస్థానే పార్లమెంట్‌లో ఒక బిల్లును ప్రభుత్వం ప్రతిపాదిస్తుందని ఆయన అన్నారు.

దేశంలో ముఖ్యంగా కొన్ని అతివాద రాజకీయవర్గాలు దవర్జన్య దోరణులను కొనసాగించడంపట్ల రాష్ట్రపతి ఆందోళన వెలిబుచ్చారు. ప్రజల అసంతృప్తికి నిజమైన కారణాలను తొలగించాలని ప్రభుత్వం ఆత్రతతో వున్నదని అదే సమయంలో దవర్జన్యపూరితమయిన కార్యకలాపాలను నిర్దాక్షిణ్యంగా అణచివేయవలసి వుంటుందని ఆయనఅన్నారు.

రాష్ట్రపతి తన ప్రసంగంలో సంప్రదాయానుసారంగా, గత ఏడాదికాలంలో ప్రభుత్వం చేసిన కృషిని గురించి పునర్విమర్శ చేశారు. ప్రభుత్వానికి ఎదురైన అగ్నిపరీక్షలు సవాళ్ళు గురించి, సాధించిన విజయాలుగురించి క్లుప్తంగా ప్రస్తావించారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం భారత్ ఏకీకరణను శాంతియుతంగా సాధించడంలో మాజీ సంస్థానాధీశులు ఎనలేని దేశభక్తిని అలోచనా పూరితమైన అవగాహనను ప్రదర్శించారని రాష్ట్రపతి అన్నారు.

అదేవిధంగా మాజీ సంస్థానాధీశులు వస్తుత కాలంలోవిధంగా నెరవేర్చవలసిన సాంఘిక అవసరాలను గుర్తించి మరోసారి సహకార సూత్రాన్ని ప్రదర్శించగలరని తాను విశ్వసిస్తున్నానన్నారు. ప్రస్తుత విధులతోను, సాంఘిక ప్రయోజనాలతోను సంబంధం లేనటువంటి రాజభరణాలు, ప్రత్యేకహక్కులతోకూడిన సంస్థానాదీశతత్వసిద్ధాంతం సమసమాజ సిద్ధాంతానికి పొసగదని ఆయన చెప్పారు.

బ్యాంకుల జాతీయానికి సంబంధించికూడా ఆయన ఒక ప్రకటన చేశారు.

ఉపాధిని సృష్టించే పెద్దబడులకు సాయంగా పెద్దఎత్తున పొదుపు మొత్తాలను సహకరించవలసిన అవసరం వున్నదన్నారు. జాతీయం చేయబడిన బ్యాంకుల ముఖ్యలక్ష్యాలలో ఇది ఒకటేకాగలదని ఆయన అన్నారు.

శాఖోపశాఖలుగా విస్తరించడానికి చేబట్టిన సహేతుకమైన కార్యక్రమంతో జాతీయం చేయబడిన బ్యాంకులు ఇప్పటికంటే ఎక్కువ మొత్తంలో డిపాజిట్లను సమీకరించగలవని ఆశిస్తున్నామన్నారు. అదే సమయంలో సమాజంలోని దుర్బలవర్గాలకు ఉత్పాదక పథకాలకుగాను పెద్దఎత్తున బ్యాంకులనుంచి ఆర్థిక సహాయం అందగలదన్నారు.

జాతీయకరణవిధానంలోని ముఖ్యోద్దేశం బ్యాంకులను ఇదివరకే ప్రభావితంచేసినదని వ్యవసాయ రంగానికి పరిశ్రమలకు, చిల్లర వర్తకానికి సంబంధించిన లాభదాయకమైన ఉత్పత్తిదాయకమైన కార్యకలాపాలకు తోడ్పడడానికి బ్యాంకులు ప్రయత్నిస్తున్నాయనిఆయన

(మిగతా 3 వ పేజీలో)



రాష్ట్రపతి హిందీ ప్రసంగం కార్యదర్శి పఠనంపై విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: పార్లమెంట్ ఉభయ సభల నుద్దేశించి నేడు రాష్ట్రపతి చేసిన ప్రసంగం హిందీ అనువాదాన్ని ఒక పరాయివ్యక్తి అయిన ఆయన కార్యదర్శి చదవడంపట్ల పార్లమెంటులో అభ్యంతరం వ్యక్తం చేయబడింది.

లోక్‌సభలో ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ మధులిమాయే అభ్యంతరాన్ని లేవదీస్తూ, రాష్ట్రపతిగాని, ఆయనలేకపోతే ఉపరాష్ట్రపతిగాని మాత్రమే పార్లమెంట్ నుద్దేశించి ప్రసంగించాలని రాజ్యాంగం నిర్దేశించివున్నదని పేర్కొన్నారు.

రాజ్యసభలో కాంగ్రెస్ ప్రతినిధులు, జన సంఘం, ఎస్. ఎస్. పి. సభ్యులుకూడా యిదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ లిమాయే తనవాదాన్ని కొనసాగిస్తూ, రాష్ట్రపతి హిందీలో ప్రసంగించలేకపోతే ఆయన మాతృభాష అయిన తెలుగులో ప్రసంగించి వుండవలసిందని అన్నారు.

సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ మాట్లాడుతూ, ఫలానాభాషలో ప్రసంగించవలసిందిగా రాష్ట్రపతిని ఆదేశించే అధికారం తమకు ఉన్నదో లేదో తమకు తెలియదన్నారు. పార్లమెంట్ ఉభయసభల సంయుక్త సమావేశంలో నేను సభాపతిగా వ్యవహరించవచ్చునా అని ఆయన ప్రశ్నించినప్పుడు సభ్యులు గొల్లున నవ్వారు.

ప్రస్తుత సమస్య విషయంలో రాజ్యాంగబద్ధమైన పద్ధతి, ఆచరణలోవున్న పద్ధతి ఏమిటో తమకు తెలియదని ఆయనఅన్నారు.

రాష్ట్రపతి ప్రసంగం హిందీ ప్రతిని, రాజ్యసభ కార్యదర్శి సభలో ప్రవేశపెడుతున్నప్పుడు కాంగ్రెసు ప్రతిపక్షానికి చెందిన శ్రీమతి యశోదారెడ్డి ఒక ధర్మసందేహం లేవనెత్తుతూ, రాష్ట్రపతి "పిబ్బందితోని ఒకరు హిందీ ప్రతిని చదివారు గనుక సభ దానిని గుర్తించజాలదని పేర్కొన్నారు.

రాష్ట్రపతి హిందీలోగాని, ఇంగ్లీషులోగాని తమ ప్రసంగం చేయడం, దాని తర్జుమాను ఉపరాష్ట్రపతి చదవడం ఇంతవరకు ఆచారంగా ఉంటున్నదని, ఇవాళ రాష్ట్రపతి పిబ్బంది సభ్యులకారు ఆ ప్రసంగం హిందీ ప్రతిని చదవడం "పార్లమెంట్‌ను కించపర్చడమే అవుతుందని ఆమె అన్నారు.

రాజ్యసభ అధ్యక్షుడు శ్రీ వఫక్ మాట్లాడుతూ ప్రభుత్వాధినేత అయిన రాష్ట్రపతి పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగించారని, ఆయన ఉత్తర్వులపై ఆయన కార్యదర్శి ఆ ప్రసంగాన్ని హిందీలోకి అనువాదం చేశారని, అన్నారు. హిందీ అనువాదం రాష్ట్ర పతి అధికారిక ప్రసంగమేనన్నారు. రాష్ట్రపతి చర్యపై తాము వ్యాఖ్యానించడం సక్రమంకాదని, సభలో చర్చ ప్రతిసంతటినీ రాష్ట్రపతి పరిశీలనార్థం ఆయన ముందుంచగలమని, శ్రీ వఫక్ తెలిపారు.

రాష్ట్రపతి ప్రసంగం ఇంగ్లీషు, హిందీ పాటాలు రెండూ సభలో ప్రవేశపెట్టబడతాయని ఆయన నిర్ణయించారు.

శ్రీ రాజనారాయణ మాట్లాడుతూ డాక్టర్ నాగేంద్రసింగ్ రాష్ట్రపతి ప్రసంగం హిందీ అనువాదాన్ని చదవడం ప్రజాస్వామ్య విరుద్ధమని, రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని పేర్కొన్నారు.

శ్రీ భూపేష్‌గుప్తా మాట్లాడుతూ, అది రాష్ట్రపతి ప్రసంగం హిందీ అనువాదం మాత్రమేనని, అదే రాష్ట్రపతి ప్రసంగంగా పేర్కొనరాదని అన్నారు.

శ్రీ బి.కె.పి. సిన్హా (కొత్తకాం.) లోపా

(మిగతా 4 వ పేజీలో

ఎస్. ఎస్. పి. లో చీలిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : భారత సంయుక్త సోషలిస్టుపార్టీలో లోలోపల ఉన్న విభేదాలు నేడు పార్లమెంటు బడ్జెటు సమావేశాల ప్రారంభంలో పూర్తిగా బయటపడ్డాయి.

రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాలన్న నిర్ణయాన్ని, 26 మంది సభ్యులగల ఈ పార్టీలో 10 మంది సభ్యులు అసలు జరుపలేదు. వీరు సభలోనే ఉండిపోయారు.

పార్లమెంట్ ఉభయసభల సంయుక్త సమావేశం ప్రారంభం కానుండగా ఎస్.ఎస్.పి. పార్లమెంటరీ పార్టీ హడావిడిగా సమావేశమై తీవ్రమైన వాదోపవాదాల అనంతరం రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాలని తీర్మానించింది.

అయితే ఈ సమావేశం తగిన నోటీసు లేకుండా ఏర్పాటుచేశారన్న కారణంతో శ్రీ ఎస్.ఎం. జోషితోసహా పదిమందికి పైగా సభ్యులు పార్టీ సమావేశానికి హాజరు కాలేదు.

శ్రీ ఎస్. ఎం. జోషి ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ తాను హిందీకి పూర్తిగా అనుకూలుడనని, అయితే దానిని జాతీయ భాషగా ఆమోదింపజేయడానికి నానాటికీ వ్యతిరేకతను పెంచుకొనే దోరణికి వ్యతిరేకినని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగానికి అనువాదపు ఏర్పాట్లు జరిగినప్పుడు, సమావేశాన్ని బహిష్కరించడం వల్ల ఆసలు లక్ష్యానికే భంగం కలుగుతుందనారు.

రష్యా విమాన దళ అధిపతి హైదరాబాద్ రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : సోవియెట్ వైమానిక దళం ప్రధానాధికారి, రక్షణ శాఖ ఉపమంత్రి ఎయిర్‌మార్షల్ పి.ఎస్. కుట్రకోవ్ నేడు హకీంపేటలోని వైమానికదళ కేంద్రాన్ని, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ సంస్థను సందర్శించారు.

చాలీహా రాజినామా ఉపసంహరణ

షిల్లాంగ్, ఫిబ్రవరి 20 : అధిష్ఠాన వర్గం కోర్కెను అనుసరించి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగాలని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి.పి. చాలీహా నిశ్చయించుకున్నారు.

ఈ నెల 23వ తేదీన ఏర్పాటు చేసిన అస్సాం కొత్త కాంగ్రెసు శాసనసభా పార్టీ సమావేశాలు రద్దు చేసినట్లు పార్టీ నాయకుడుగా శ్రీ చాలీహా పార్టీ సభ్యులందరికీ టెలిగ్రాం ద్వారా తెలియజేశారు.

అనారోగ్యం కారణంగా ఈ పదవినుంచి తప్పుకోవాలని శ్రీ చాలీహా మొదట నిశ్చయించుకుని, తమ స్థానే కొత్త నాయకుని ఎన్నికకు 23వ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈయన వయస్సు 58 ఏళ్ళు.

శ్రీ చాలీహా ఆరోగ్యం ఇప్పుడు మెరుగయింది. ఆయన తమ రాజీనామాను ఉపసంహరించుకున్నారు.



రష్యాలో జాతీయ రహదారుల అభివృద్ధికి రూ 25 కోట్లు

కేంద్రం మంజూరు: బుడమేటిపై వంతెనకు ప్రారంభోత్సవంచేస్తూ జె. వి. ప్రకటన

విజయవాడ ఫిబ్రవరి 20.

రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికిగాను 40 కోట్ల రూపాయలను మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని, కేంద్రం ప్రస్తుతం 25 కోట్ల రూపాయలను ఇచ్చే సూచన కన్పిస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేటి ఉదయం తెలియజేశారు.

ఇక్కడకు 21 కిలో మీటర్ల దూరంలో కేసరిపల్లి సమీపాన బుడమేరుపై కొత్తగా నిర్మించిన వంతెనకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా శ్రీ నరసింగరావు మాట్లాడుతూ 1969-70లో కేంద్రం 190 లక్షల రూపాయలను ఇచ్చినదని, వచ్చేఏడు 300 లక్షల రూపాయలు మంజూరు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయని చెప్పారు. జాతీయ రహదారులపై ఎక్కడ ఆటంకాలు లేకుండా చేయడం వాల్వ ప్రణాళికలో జరగగలదని ఆయన చెప్పారు.

శ్రీ జె. వి. తన ప్రసంగంలో ఇలాఅన్నారు: మన రోడ్లు బాగాలేవనే అపప్రథవున్నది. జాతీయ రహదారులన్నీ అని పైమాటు రాష్ట్రంలోవున్నా, ఆంధ్రప్రదేశ్‌లో వున్నా, ఒకే ప్రమాణం వుండాలని కేంద్ర మంత్రికి తెలియపరిచాను. మనరాష్ట్రంలో జాతీయ రహదారులు చాలాచోట్ల ఇరుకుగా వున్నాయి. రాష్ట్రంలో 1456 మైళ్ళ మేరకు జాతీయ రహదారులు వున్నాయి. వీటికి ఇరుకురోడ్డు ఎక్కువ. వాల్వ ప్రణాళికలో 560 మేరకు అభివృద్ధి చేయవిచ్చయించారు. ఇందుకు 14 కోట్లకుపైగా ఖర్చు అవుతుంది.

వాల్వ ప్రణాళికాంతానికి మద్రాసు—విజయవాడ విశాఖ జాతీయ రహదారిని, విజయవాడ—హైదరాబాద్ జాతీయ రహదారిని ఆదర్శ రహదారులుగా చేయదలచుకున్నాము.

రహదారుల నిర్వహణకు ఇదివరలో సాలీనా మైలుకు రూ 3500 చొప్పున ఇచ్చారు. ఎక్కువ ఇవ్వవలసిందిగా కోరాము. ఇప్పుడు మైలుకు రూ 5200 చొప్పున ఇస్తున్నారు. వచ్చే ఏడాది పెంచేవీలున్నది.

రాష్ట్ర రహదారులనుకూడా బాగు చేయాలనే ఉద్దేశ్యంతో వాల్వ ప్రణాళికలో 18 కోట్ల రూపాయల వరకు కేటాయించాము. 12960 మైళ్ల రహదారులు పబ్లిక్ వర్క్స్‌శాఖ అధీనంలో వున్నాయి. జిల్లా పరిషత్‌ల అధీనంలోవున్న రహదారులలో 320 వరకు చేర్చుకున్నాము. 1950మైళ్ల రోడ్లనుకూడా రప్పాలు, భవనాలశాఖకు ఇస్తే బాగుంటుందని జిల్లా పరిషత్‌ల అధ్యక్షుల సభ భావించింది. దీనికి తగినంత డబ్బు వుండాలి. క్రమేపీ మరికొన్ని మైళ్ళరోడ్లను తీసుకునే అవకాశం వున్నది.

గృహ వసతి

విజయవాడ బందరు వంటి పట్టణాలలోమధ్యతరగతి, వ్యల్పాదాయ ఉద్యోగులకు గృహవసతిగురి చిన్న కలెక్టర్‌గారులడిగారు. ఇంటి అద్దెసభకంక్రింద కొంతమొత్తాన్ని కేటాయించే అవకాశంవున్నది. హౌసింగ్ బోర్డువారు ప్రతిజిల్లాలో గృహనిర్మాణ పథకాలనుఅమలు జరపాలని అనుకొంటున్నారు.

ఈవంతెనపని 1965లో ప్రారంభమైనది. కాస్త జాప్యం జరిగినా రూ 17 లక్షల 20 వేల ఖర్చుతో పూర్తి అయింది ఇప్పుడు బుడమేరు పొంగినా రాకపోకలకు ఎలాంటి ఇబ్బందివుండదు. నీరు ఎక్కువగా పోయేందుకు స్థంభాల సంఖ్యను పెంచడం మురవాహం. వరద కట్టలనువత్తు చేయించడానికి వంతెనకు అటూనిటూ రోడ్లు నీటిలో మునిగిపోకుండా అవసరమైతే దాని పొడవునుకూడా పెంచడానికి కృషి చేస్తామని రోడ్‌ఇంజనీరు అంటున్నారు. ఈవంతెన నిర్మాణం వల్ల పూదయాలకు ఎదురీదినంది. ఆంధ్రప్రదేశ్ మనది. అన్నిజిల్లాల అన్నిజిల్లాలలోను వెనుకబడిన ప్రాంతాలు ప్రజలు వున్నారు. అందరికీ సమానావకాశాలు, సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించుకొన్నాము. పథకబద్ధమైన అభివృద్ధిని ఆదర్శంగా పెట్టుకొన్నాము. ప్రభుత్వ కృషి విజయవంతంగా జరగాలంటే ప్రజల సహకారం అవసరం. ప్రజలు నిర్మాణాత్మక దృక్పథంతో ఏ పథకాన్నయినా పరిశీలించి ప్రజాయోగక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలనే బలపరచాలి. స్వార్థపరత్వానికి ఉపయోగపడే వాటిని నిరసించాలి.

"4వ ప్రణాళికలో గ్రామీణ రహదారులకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి ఎక్కువ డబ్బు కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. అభివృద్ధికి రాచబాట రహదారులు 11.

సభకు శాసన సభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు అధ్యక్షత వహించారు. బుడమేటి నీటిసాగుకు ఉపయోగించే పథకాలను

(మిగతా 3వ పేజీలో)

బుడమేటిపై వంతెనకు ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 20వ తేదీన ప్రారంభోత్సవం చేసినప్పటిఫోటో. ఇందులో కృష్ణా జిల్లాకలెక్టర్ శ్రీ సి. ఎస్. శర్మ మూవరిం పెండెంటు ఇంజనీరు శ్రీయుతిరాజులు, శ్రీ చనుమోలు వెంకట్రావు (ఎం ఎల్. ఏ) శ్రీ అక్కినేని భాస్కరరావు (ఎం. ఎల్ ఏ) శ్రీ టి. రాజారావు (ఎ. ఐ. ఇ.)లను చూడవచ్చు.

ఆంధ్రలో చక్కెర ధర

న్యూఢిల్లీ ఫిబ్రవరి20— భారత ప్రభుత్వం లెవీ చక్కెర ధరను గురించి నిన్నచేసిన ప్రకటనలోని వివరాలనుబట్టి, మొత్తంఖాదీ లక్కువ రేట్లు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. అయితే టారిఫ్ కమిషను సిఫారసుల ప్రకారం ఈ నిర్ణయం జరిగింది కనుక తగ్గుదల రకరకాలుగా వుంది.

టారిఫ్ కమిషన్ సిఫారసుమేరకు ప్రభుత్వం ఆమోదించినతర్వాత 1969-70 సీజనులో 1-29 గ్రేడుకు చెందిన లెవీ చక్కెర ఫ్యాక్టరీ వెలువల ధరలు 15 మండలాలకు నిర్ణయించబడినవి (దీనిలో ఎక్స్‌ఫాక్టరీ సుంకం కూడా చేరివున్నది)

ఈ 15 మండలాలలోను ఆంధ్రప్రదేశ్ ఒకటి. ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీ వెలువల ధర రు 150.43గా నిర్ణయించబడింది

ప్రాంతీయ సంఘానికి

తెలంగాణా సర్వీసులు బదిలీ చేస్తే ప్రత్యక్ష చర్య

తెలంగాణా ఎన్.జి.ఓ. సంఘాధ్యక్షుని హెచ్చరిక

("ఆంధ్రపత్రిక;; ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20: తెలంగాణా ఎన్. జి. ఒ.సంఘం గట్టిగా వ్యతిరేకిస్తున్నప్పటికీ తెలంగాణా సర్వీసులను ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘానికి బదలీ చేయాలని కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తెలంగాణా ఉద్యోగులు తీవ్రంగా ప్రతిఘటించగలరని, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రాజకృష్ణారెడ్డి నేడు ఇక్కడ అన్నారు.

తెలంగాణా సర్వీసులను ప్రాంతీయ సంఘానికి బదలీచేసినట్లయితే తమ సంఘం ప్రత్యక్ష చర్యకుసైతం పూనుకొనగలదని శ్రీ రాజకృష్ణారెడ్డి పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

కేవలం చర్చావేదిక మాత్రమే అయిన ప్రాంతీయ సంఘానికి తెలంగాణా సర్వీసులను బదిలీచేయడంవల్ల ప్రయోజనమేమీ వుండదని తమ సంఘం భావిస్తున్నదనీ, అంతేకాక ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు ఎప్పుడూ 'ముఖ్యమంత్రి ఎన్నుకున్న వ్యక్తి'గానే వుంటారనీ ఆయన అన్నారు.

ప్రాంతీయ సంఘం స్వతంత్రంగా వ్యవహరించజాలదనీ, తెలంగాణా ప్రాంతం చట్టబద్ధమైన ప్రయోజనాల రక్షణకు తెలంగాణా శాసన సభ్యులు ప్రభుత్వం పై పత్తిడి తీసుకురాజాలరనీ గత అనుభవం నిరూపిస్తున్నదనీ, ప్రాంతీయ సంఘం నిర్ణయాలపై ముఖ్యమంత్రి, ఆయన సహచరులకుబలీతేకసానదమన్నదని బరుగులేదనీ అంతేకాక ఆ నిర్ణయాలను విధిగా ఆమోదించవలసిన అవసరం లేదనీ ఆయనవివరించారు.

పరిపాలన సమర్థవంతంగా జరిగేందుకు సిబ్బంది సైతికస్థాయిని ఉన్నతమైన స్థితిలో ఉంచేందుకు తెలంగాణా సర్వీసులను ప్రాంతీయ సంఘానికి బదిలీ చేయరాదనీ ఆయనతెల్పారు

ఉద్యోగులకు సంబంధించినంతవరకూ రిక్రూట్‌మెంట్‌ను వికేంద్రీకరించాలనీ హామా సంఘం చేసిన సిఫార్సులవల్ల తెలంగాణా ప్రాంతంలో తెలంగాణా వారికిమాత్రమే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఏర్పడదనివెప్పారు.

తెలంగాణా ఉద్యోగుల సాధకబాధకాల పరిశీలనకు "ఉన్నతాధికార సంఘాన్ని;; నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా చేసిన ప్రకటన పట్ల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉన్నతాధికార సంఘం ప్రభుత్వానికి సలహాలు మాత్రమే ఇస్తుందనీ, ప్రభుత్వం పెక్కు హైకోర్టు తీర్పులనే అమలు జరుపని పరిస్థితులలో ఆ సలహాలను ఆమోదించడం జరుగుతుందన్న హామీలేదనీ అదిపేర్కొన్నది.

అందువల్ల, తెలంగాణా ఉద్యోగుల సాధకబాధకాల పరిశీలనకు సుప్రీంకోర్టుకు చెందిన ఒక న్యాయమూర్తి అధ్యక్షతన చట్టబద్ధమైన ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని సంఘం కోరింది.

'తెలంగాణా ఉద్యోగుల సమస్యలను ఒక మాసంరోజులలో పరిష్కరించగలమని గత ఆగస్టుమాసంలో ఉద్యోగులు సమ్మె ఉపసంహరించినప్పుడు ముఖ్యమంత్రి తివారీగారు చేశారు. ఇప్పటికీ ఆరు మాసాలకు పైగా గతించినా ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించడానికి

మిగతా 4 వ పేజీలో

ఒరిస్సా మిశ్రమ ప్రభుత్వంలో చీలిక

స్వతంత్రపార్టీతో తెగతెంపులకు ఏడుగురు జనకాంగ్రెస్ సభ్యుల ప్రకటన

భువనేశ్వర్, ఫిబ్రవరి 20 : ఒరిస్సాలో స్వతంత్రపార్టీ నాయకత్వంలోని మిశ్రమ ప్రభుత్వంనుంచి ఉపసంహరించుకొనడానికి తగిన వాతావరణాన్ని కలుగజేయవలసినదిగా జనకాంగ్రెస్‌కు చెందిన ఏడుగురు శాసన సభ్యులు తమ పార్టీ అధ్యక్షుడు శ్రీ పటితమోహన్ ప్రధాన్‌ను కోరారు.

శ్రీ ప్రధాన్ జనకాంగ్రెస్ శాసన సభా పార్టీ నాయకుడు, ఉప ముఖ్యమంత్రి కూడా. ఏడుగురు శాసన సభ్యులు శ్రీ ప్రధాన్ సంయుక్తంగా ఒక లేఖ వ్రాస్తూ మిశ్రమ ప్రభుత్వం రాష్ట్రాన్ని మూడేళ్లపాటు పరిపాలించినప్పటికీ, ప్రజల అభీష్టాలను నెరవేర్చలేకపోయిందనీ, అంతేకాక, ప్రజల ఆశలన్నీ వమ్ము అయిపోయాయనీ పేర్కొన్నారు. వీరు తమపాత్రుమలనన్నిత్రమైనదిగా పేర్కొన్నారు.

సంతకాలు చేసిన ఏడుగురిలోను ఒకరయిన శ్రీ ప్రతాప్ చంద్ర పట్నాయక్ ఈ లేఖ ప్రతులను నేడు పత్రికా ప్రతినిధులకు పంచిపెట్టారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : ప్రస్తుత లోక్‌సభ సభ్యుడు శ్రీ ఎస్.ఆర్. రాణి, రెండవ లోక్‌సభ సభ్యుడు శ్రీ ఎం.కె. జినరాజ్, మూడవ లోక్‌సభ సభ్యుడు శ్రీ ఎల్. ఎస్. భట్కార్‌లు మృతికి లోక్‌సభ నేడు సంతాపం ప్రకటించింది.

గిద్దలూరు పంచాయితీ సమితి

బహిరంగపు వేలము నోటీసు

ఆర్.సి.నెం.2650/66 తేది 13-2-70

గిద్దలూరు పంచాయితి సమితి వారి కార్పెంటరు సెంటరులోని ముడిసామానులు(కొత్తవి) చేసిన పరికరములు తదితరములు తేది 28-2-70 ఉదయము గం 11-30 నుండి కార్పెంటరు సెంటరు ఆవరణములో (పాగాకు కంపెనీ వద్ద) బహిరంగముగా వేలము వేయబడును. వేలమునందు పాల్గొనదలచిన వారు రూ. 10/-ధరావత్తు చెల్లించి వేలము నందు పాల్గొనవలెను. వేలములో కొన్న వస్తువుల ధర ఆరోజు సాయంత్రం 5 గంటల లోపల పూర్తి పైకము చెల్లించి వారి వస్తువులు తీసికొని పోవలయును. ఆ రోజు ఉదయము గం 10-30 నుండి వేలము వేయబడు వస్తువులను చూచుకొనవచ్చును.

వేలము వేయబడు వస్తువుల జాబితా

1.	బోల్టులు	వివిధ సైజులలో
2.	వాషెర్లు	వివిధ రకములు
3.	నట్లు	;;
4.	ములుకులు	;;
5.	స్క్రూలు	;;
6.	పార్టువర్క్ మెషీన్లేడ్లు	;;
7.	గరుకు కాగితములు	;;
8.	కాపర్ బిట్టులు	;;
9.	డ్రాయర్ బీగములు	;;
10.	బ్రాస్‌బోల్టులు	;;
11.	వర్క్ బెంచులు	;;
12.	బ్లూట్యాగ్‌లు	;;
13.	హింగ్‌లు	;;
14.	డ్రాయరు పుల్లరులు	;;
15.	మిషన్-స్క్రూలు	;;
16	స్టూల్స్	;;
17.	బుక్ స్టాండ్స్	;;
18	టేక్ కుర్చీలు	;;
19.	క్యాప్ స్టూల్స్	;;
20.	టేపాయిలు	;;
21.	కిటికీ చట్రము	;;
22.	బకెట్లు	;;
23.	నీళ్ళబుడ్డి	;;
24	క్యారమ్ బోర్డులు	;;
25.	రూలర్లు	;;
26.	బ్యాగ్ హ్యాండిల్స్	;;
27.	ఎడ్వర్టైజింగ్ కాడ్‌మిషన్	;;
28	ప్లేనింగ్ తికనింగ్‌మిషన్ 1H. P. మోటార్‌తోసహా	;;
29.	ముడిచేకు కర్ర	;;

(సం.) ఎస్. అబ్దుల్ గఫూర్,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్,
పంచాయితీ సమితి, గిద్దలూరు.

ఖమ్మం మునిసిపాలిటీ

అర్జంటు టెండరు నోటీసు

మోడల్‌మ్యూనిసిపల్ 1954 పెట్రోలు ఇంజనుగల మున్సిపల్ ట్రక్కుకు పెట్రోలు PGVనాఫ్‌ఎగ్జాస్టర్ పైపు డిపెలుయించుటకు బిగించి మున్సిపల్ ఆఫీసులో వప్పచెప్పుటకు సీల్డు టెండర్లు 27-2-70 సా: 4 గం లోపున ముట్టులాగున మున్సిపల్ శ్రీకటరీ గారికి కోరబడుచున్నవి. టెండరుతోబాటు రూ 250/-సెక్యూరిటీ డిపాజిటు ఎట్టి రశీదుజతపర్చి పంపుకొనవలెను. ఇంజను పడిపించి సంతృప్తికరముగా పనిచేయించి పడిపినదివబిల్లు చెల్లింపబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం.) యస్. జె సుందర్రావు,
సెక్రటరీ.

డిప్యూటీ సాల్ట్ కమిషనర్ వారి ఆఫీసు

పో బా. నెం. 706, మద్రాసు-6

ఈ క్రింది వానికి సీపిడబ్ల్యు డి, రైల్వేస్, రాష్ట్ర పి డబ్ల్యు డి లలో నిర్మింపు పొందిన కంట్రాక్టర్ల నుంచి మరియు ప్రభుత్వాల కంట్రాక్టర్ల నుంచి మీలుచేసిన టెండర్లను 23-2-1970 పా. 3 గంటల వరకు కోరబడుచున్నవి. వాటిని అదేరోజు పా. 4 గంటలకు తెరవబడును.

1. ఆంధ్రప్రదేశ్, నెల్లూరు జిల్లా, ఇసకపల్లి సాల్టు ఫ్యాక్టరీవద్ద, ప్లాట్‌ఫారం IV నుంచి ప్లాట్ ఫారం VI వరకు రోడ్డు వేయుట మరియు కల్వర్టులు నిర్మించుట. ధరావతు రు. 65,000/-

2. ఆంధ్రప్రదేశ్, నెల్లూరు జిల్లా, ఇసకపల్లి సాల్టు ఫ్యాక్టరీవద్ద ప్లాట్‌ఫారం నెం VI నుంచి ప్లాట్‌ఫారం నెం.VIII వరకు రోడ్డు వేయుట మరియు కల్వర్టులు నిర్మించుట. ధరావత్తు రు. 670/-.

టెండరు ఫారములు, ఇతర వివరములను తేది 21-3-1970 వరకు ఫారం ఒకటికి రు. 0-50 పైసలు చెల్లించి, సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్, III ప్లేస్, బ్లాకు నెం.3, శాస్త్రిభవన్, మద్రాస్-3 వారి నుంచి పొందవచ్చును.

కంట్రాక్టర్లకు సరఫరా చేయు సాధారణ వివరములలోని నిబంధనలప్రకారం ధరావతును చెల్లించవలెను.

davp 533(61)/69

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంపాయ్‌మెంట్ & ట్రెయినింగ్

కార్మిక ఉద్యోగ, పునరావాస మంత్రిత్వ శాఖ

సెంటల్ ఎంపాయ్‌మెంట్ ఎక్చేంజి

సవరణ

దేశీయాంగ మంత్రిత్వ శాఖలో అసిస్టెంట్ల ఉద్యోగములకై తెలుపడిన నెం 3/70 రు. ప్రకటన విషయమై ఈ క్రింది విధముగా పదోన్నతిపరిమితి పెంచవలసినట్లు అందరి ఎరుక నిమిత్తము ప్రకటించబడుచున్నది. వయసు:-తేది 1-1-70కి కనీస వయసు 20 సంవత్సరములు. గరిష్ఠ వయసు 34 సంవత్సరములు. అర్హతలు ఎగ్జిగా అవగా గుర్తింపబడిన యూనివర్సిటీ డిగ్రీ లేక సమాన అర్హత నిబంధనలలో మార్పులేదు. దరకాస్తులు స్వీకరించు గడువుతేది కూడా 5 మార్చి 1970 వరకు పొడిగించబడినది.

DAVP. 591(56)/69

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - ప్రజా పనుల శాఖ

కృష్ణా గోదావరి డెల్టా మురుగునీటి పారుదల పథకము, టెండరు నోటీసు నెం. 10/69-70

వేరువేరుగా సీలుచేసిన టెండర్లు, రిజిష్టరుకాబడిన క్లాసు 1, 2 మరియు 3 కాంట్రాక్టర్లనుండి, మరియు ప్రచురించిన ఫారములనుండి, ఈ దిగువ పేర్కొనబడిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనుల శాఖ స్పెషలు డ్రెయినేజి సర్కిలు, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా వారిచే 10-3-70 వ తేది సాయంత్రము 3-30 గంటవరకు తీసికొనబడును. మరియు అదేరోజు సాయంత్రము 4 గంటకు ఈ దిగువ పేర్కొనబడిన పనులకు టెండరు వేసిన వారిచే టెండర్లు తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరము	ధరావతు రు.	టెండరు ఫారము రు.	పని పూర్తి చేయు కాలపరిమితి	టెండరు ఫారం అమ్మే చివరి తేదీ
	తూర్పుగోదావరి జిల్లా కాకినాడ తాలూకాలోని బిక్కవోలు డ్రెయిన్‌ను వెడల్పు చేయుట.				
1.	రీచ్ నెం. I మై 12/3 నుండి మై 12/6వరకు (కి.మీ.19.8 నుండి 20.4 కి. మీ. వరకు)	రూ. 4,350	రూ 32	4 నెలలు	రూ. పై. 15-45
2.	—డిటో— —డిటో— రీచ్ నెం. మై 12/6 నుండి మై 13/1వరకు (కి.మీ.20.4 నుండి కి. మీ. 21.0 వరకు)	4,150	రూ 32	4 నెలలు	15 45

2. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు తీసుకోవుటకు చివరి తేది 5-3-70.

3. టెండరు ఫారములు అమ్మకమునకు సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనుల శాఖ, స్పెషల్ డ్రెయినేజి సర్కిలు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా వారి కార్యాలయములో 2-3-70 నుండి 9-3-70 వరకు ఉదయము 11 గంటలనుండి సాయంత్రము 5 గంటల వరకు పనివేళలో రోజులలో లభించును. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు పంపువారు కాంట్రాక్టరుగా రిజిష్టరుకాబడినట్లు ధృవీకరణ పత్రమును జతపర్చవలయును.

4. టెండరు ప్రతులు తిరిగి ప్రెజెంటు "పబ్లిక్ వర్క్సు III అండర్ రెమునెరేషన్, టెండరు ఫారముల ధర" అను పద్దుక్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప్రజాపనుల శాఖ, డ్రెయినేజి డివిజను నెం. 1, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా వారి కార్యాలయ అమ్మకపట్టి, టెండరు ఫారములు కొనుటకు పంపు దరఖాస్తులకు ఈ పథకానికి జత పర్చవలెను. టెండరు ఫారములను పోస్టుద్వారా పంపబడవు.

5. పదరు సూపరింటెండింగు ఇంజనీరువారు యేయొక్క టెండరైనను లేదా యెక్కువ టెండర్లనైనను యే కారణములు తెలుపకయే తిరస్కరించు అధికారము కలిగి యున్నారు.

6. చీఫ్ ఇంజనీరు ప్రాజెక్టు, హైదరాబాద్‌తో రూ. 50,000/- డిపాజిట్ చేసిన కాంట్రాక్టర్లు స్పెషల్ పేర్కొనబడిన 3 వ కాలములోని, ప్రథమ ధరావతు సొమ్ములో 2/5 వంతు సొమ్మును చెల్లించవచ్చును.

(సం) మహమూద్ హుస్సేన్,
సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనుల శాఖ.
స్పెషల్ డ్రెయినేజి సర్కిలు, ఏలూరు, ప.గో. జిల్లా.

పన్నుల ఎగవేత దర్యాప్తు సంఘం

సుప్రీంకోర్టు మా. జీ న్యాయమూర్తి వాంఛూ అధ్యక్షతన నిపుణుల సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

ప్రత్యక్ష పన్నుల ఎగవేతను, ఇతర మార్గాలద్వారా పన్నులను తప్పుకోవడాన్ని పరిశీలించి, వాటిని నివారించడానికి న్యాయశాస్త్ర, పరిపాలనా సంబంధమైన చర్యలను సూచించేందుకు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ కె ఎన్ వాంఛూ అధ్యక్షతను కేంద్రప్రభుత్వం నిన్న ఒక నిపుణుల సంఘాన్ని నియమించింది.

ఈ సంఘం ఈ క్రింది విషయాలపై నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలను సిఫార్సు చేస్తుంది. (1) గుప్త ధనాన్ని వెలికితీయడానికి, భావిలో పన్నుల ఎగవేతద్వారా ఈ గుప్త ధనాన్ని కూడబెట్టకుండా ఉండడానికి (2) ట్రస్టీల మువ్వన్నెవాట ఏర్పాటుద్వారా చట్టబద్ధంగా పన్నులమినహాయింపుకొనడాన్ని అరికట్టడానికి (3) పన్నుల బకాయిలు తగ్గించడానికి అవసరమైన చర్యలను గురించి ఈ సంఘం సిఫార్సులు చేస్తుంది.

ఈ పన్నుల చట్టాలలో అనుమతించిన వివిధ మినహాయింపులను ఈ సంఘం పరిశీలించి, వాటిలో అవసరమైన మార్పులను, తగ్గింపులను, లేదా మినహాయింపుల రద్దును సూచిస్తుంది.

తమ సిఫార్సులన్నిటిని చట్టబద్ధంగా అమలు చేయడానికి పన్నుల మదింపును, పరిపాలనా యంత్రాంగాన్ని మెరుగుపరచే విధానాన్ని కూడా ఈ సంఘం సూచిస్తుంది.

ఈ సంఘంలో ఈ క్రిందివారు సభ్యులు: శ్రీయుతులు ఎం.సి. చిటాలే (బొంబాయిలోని వార్డర్డ్ ఆడిటింగ్ అకౌంటెంట్), ఎన్. ప్రకాష్‌చోప్రా (ఢిల్లీలోని వార్డర్డ్ అకౌంటెంట్), కేంద్ర రెవిన్యూ బోర్డు మాజీ సభ్యుడు. ప్రస్తుతం డిప్యూటీ కంట్రోలర్, ఆడిటర్ జనరల్ శ్రీ పి.సి. పాధి, ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ డి.కె. లంగ్‌వేకర్.

రాబడినన్ను శాఖ కమిషనర్ శ్రీ ఎన్. నారాయన్ ఈ సంఘం కార్యదర్శిగా ఉంటారు.

లోక్‌సభలో కాంగ్రెసు బలం 4కు పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ ఆర్. దశరథరామరెడ్డి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో చేరిన ఫలితంగా లోక్‌సభలో కాంగ్రెసు బలం 04 కు పెరిగింది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన గల కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ బలం ఇప్పుడు 221 ఉన్నది. సభాపతితోసహా మొత్తం సభ్యుల సంఖ్య 523. ఇటీవల మరణించిన శ్రీ ఎస్.ఆర్. రావే (కాంగ్రెసు)తో సహా మొత్తము ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నవి.

డి.ఎం.కె. (25), మితవాద కమ్యూనిస్టు పార్టీ (24) మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ (19)లు శ్రీమతి ఇందిరాగాంధిని బలపరుస్తున్నవి. అందుచేత ప్రధానమంత్రికి లోక్‌సభలో మెజారిటీ బలం (289) ఉన్నది.

ఒంగోలు తాలూకాలో రెండు కొత్త పోస్టు ఆఫీసులు

ఒంగోలు, ఫిబ్రవరి 20: ఒంగోలుతాలూకాలోని గుండాయపాలెం, బసవన్న పాలెంలలో తపాలాకార్యాలయ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వి. జయరామన్ బ్రాంచి తపాలా కార్యాలయాలకు ప్రారంభోత్సవం చేశారు.

పార్లమెంటు బడెట్ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ప్రధానమంత్రిని, ఆమె పార్టీని ఎదుర్కోవాలన్న తమ ఉద్దేశాన్ని ప్రతిపక్షాలలో ఒక వర్గం ప్రకటించడంతో నేటి నుంచి ఇక్కడ ప్రారంభం కానున్న పార్లమెంటు బడ్జెటు సమావేశాలు ప్రశాంతంగా కాక, కల్లోలపూరిత వాతావరణంలో సాగవచ్చు.

ముఖ్యంగా, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో జరిగిన సంఘటనలతో క్రోధం చెందిన కాంగ్రెస్(సంస్థ), జనసంఘం, ఎస్. ఎస్. పీ.లు సుప్రీంకోర్టు తీర్పు, బ్యాంకులను తిరిగి జాతీయం చేస్తూ చేసిన ఆర్డినెన్స్, పశ్చిమ బెంగాల్‌లో రాజ్యాంగ విచ్ఛిత్తివంటి అనేక సమస్యలను ప్రస్తావించడానికి సిద్ధపడుతున్నవి.

ఉత్తరప్రదేశ్, బీహార్ గవర్నర్లపాత్రను ప్రశ్నిస్తూ, జనసంఘం వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టింది.

తాజా పరిణామాలను గురించి సమీక్షించేందుకుగానుక్ష కాంగ్రెస్, కాంగ్రెస్‌పార్టీల అధిష్ఠాన వర్గాలు నేడు ఇక్కడ సమావేశమవుతున్నవి. తమ వ్యూహాన్ని ఖరారు చేసేందుకుగాను కొత్తకాంగ్రెస్, అన్ని ప్రతిపక్షాల పార్లమెంటరీ విభాగాలు రానున్న మూడు రోజులలో సమావేశమవుతున్నవి.

కొత్త రైల్వే మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా 23వ తేదీన లోక్‌సభలో రైల్వే బడ్జెట్ ప్రవేశపెడతారు.

ఆర్థిక శాఖనుకూడా నిర్వహిస్తున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 28వ తేదీన సాధారణ బడ్జెట్ సమర్పిస్తారు.

రాజధానికి రైతు కూలి యాత్ర

ఫిబ్రవరి 26 న

విజయవాడ, ఫిబ్రవరి 20: భూములపై గరిష్ఠ పరిమితిని తగ్గించాలని, మిగులు భూములను, బంజరు భూములను పంచిపెట్టాలని, భూమిశిస్తు బకాయిలను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం, కిసాన్‌సభ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కలసి ఫిబ్రవరి 26న హైదరాబాదుకు వ్యవసాయ కూలీల, రైతుల యాత్రను నిర్వహించనున్నాయి.

ఈ సందర్భంగా హైదరాబాదులో జరిగే సభలో అఖిలభారత కిసాన్‌సభ అధ్యక్షులు శ్రీ ఎ. కె. గోపాలన్, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య ప్రసంగిస్తారు.

ముగ్గురు బంగ్లా కాంగ్రెస్ మంత్రుల రాజీనామా

కలకత్తా, ఫిబ్రవరి 20: బంగ్లా కాంగ్రెస్ ఆదేశం ప్రకారం ముగ్గురు బంగ్లా కాంగ్రెస్ మంత్రులు ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీకి వ్రాసిన వినిష్ట లేఖలో వారు తమ రాజీనామాలు దాఖలు చేశారు.

తమను వెంటనే విడుదల చేయవలసిందని వారు ముఖ్యమంత్రిని కోరారు.

శ్రీ ధారా ఆ లేఖను పత్రికలకు విడుదల చేశారు.

మార్క్సిస్టులు, సామాన్య ప్రజానీకం ప్రయోజనాలకు భంగకరంగా తమ పార్టీకి వైఖరికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆక్రమించుకున్నారని ఆ ముగ్గురు మంత్రులు ఆరోపించారు.

మార్క్సిస్టు పార్టీ వక్రసంఘటనకు, ప్రజలకు ఒక పీడగా తయారైందని వారు నిర్వచించారు.

వ్యవసంఘటనను రక్షించి, ప్రజలకు సేవ చేయాలనే ఆత్రుతవల్ల, మార్క్సిస్టు పార్టీకి చాలా ఎక్కువ అవకాశం ఇచ్చాము. హింస ద్వారా తమ పార్టీ ప్రాతిపదికతో కూడిన వర్గ సంఘటనగా ఐక్యసంఘటనను మార్చడానికి వారు సాగిస్తున్న దుష్ట ఉద్యమాలను, ప్రజాభిష్టానుసారంగా బహిర్గతం చేయవలసిన సమయం ఆసన్నమైందని వారు ప్రకటించారు.

శ్రీ ధారా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ముగ్గురు మంత్రులు రాజీనామా చేసినప్పటికీ, బంగ్లా కాంగ్రెసు నాయకుడు శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీయే ముఖ్యమంత్రిగా వున్నందున, ప్రభుత్వానికి మద్దతును తమ పార్టీ ఉపసంహరించడం లేదని, తెలియజేశారు.

—o:o—

సభలు-సమావేశాలు

విజయవాడ, ఫిబ్రవరి 20: స్థానిక ఆర్య వైశ్య అధికారుల వృత్తిదారుల సాంస్కృతిక సంఘం ఏడవవార్షికోత్సవం 22వ తేదీన జరుగుతుంది.

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు సమస్య పరిష్కారానికి ప్రధానమంత్రి ప్రతిపాదనలు

బెంగుళూరులో కేంద్ర అధికారుల చర్చలు

బెంగుళూరు, ఫిబ్రవరి 20:

మహారాష్ట్ర - మైసూరు సరిహద్దు వివాదం తుదపరిష్కారానికి సంబంధించి కొన్ని రహస్య ప్రతిపాదనలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మైసూరు ప్రభుత్వానికి పంపారు.

మైసూరు-మహారాష్ట్రల మధ్య సరిహద్దు వివాదం గత 14 సంవత్సరాలుగా కొనసాగుతున్నది.

దేశీయాంగమంత్రిత్వ శాఖకు చెందిన ఇద్దరు ఉన్నతాధికారులు నిన్న ఢిల్లీనుంచి ఇక్కడకు ఆకస్మికంగా విమానంలో వచ్చి, మైసూరుముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్‌ను కలుసుకుని సరిహద్దు వివాద పరిష్కార ప్రతిపాదనలను గురించి వివరించారు. వీరు అధికారయుతంగా ఏ పత్రమూ అందజేయలేదు. ఈ అధికారులు ముఖ్యమంత్రితో నిన్న రాత్రి గంట 40 నిముషాలపాటు చర్చలు జరిపారు.

కేంద్రం ప్రతిపాదనలను రహస్యపూర్వకంగా పంపాలని, ఈ ప్రతిపాదనలకు ఆధారభూతమైన అంశాలకు వివరంగా ఒక పత్రములో పేర్కొనాలని ఆ ప్రతిపాదనలు, నాటి వివరాలు తనకు అందిన తర్వాత పరిశీలించి, తన మంత్రివర్గ సహచరులతో సంప్రదించిన తర్వాత తన అభిప్రాయం తెలియపరచగలనని శ్రీ వీరేంద్రపాటిల్ దేశీయాంగశాఖ అధికారులతో చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మొన్న రాత్రి టెలిఫోన్‌లో మైసూరు ముఖ్యమంత్రితో మాట్లాడుతూ ఢిల్లీ రావలసినదిగా ఆయనను ఆహ్వానించారు.

కాని వైద్యుల సలహా ఫలితంగా తాను ఢిల్లీకి రాలేనని, మార్చిలో ఢిల్లీకి రాగలనని శ్రీ వీరేంద్రపాటిల్ ప్రధానికి సమాధానమిచ్చారు.

అప్పుడు సరిహద్దు వివాదంపై కేంద్రం ప్రతిపాదనలను, మైసూరు ముఖ్యమంత్రికి తెలియజేయడానికి దేశీయాంగ శాఖ కార్యదర్శి శ్రీ హెచ్. లాల్(సర్వీసెస్), సంయుక్త కార్యదర్శి శ్రీ కె.ఆర్. ప్రభులను బెంగుళూరు పంపాలని ప్రధానమంత్రి నిర్ణయించినట్లు తెలియవచ్చింది.

మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై మొన్న ఢిల్లీలో కేంద్ర మంత్రివర్గంలోని ఆంతరంగిక వ్యవహారాల సంఘం చర్చించింది. మైసూరు ముఖ్యమంత్రితో సంప్రదించాలని ఈ చర్చల అనంతరం ప్రధాని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

దేశీయాంగశాఖ అధికారులు తనతో చెప్పిన ప్రతిపాదనలను వెల్లడించడానికిగాని, వాటిపై వ్యాఖ్యానించడానికిగాని శ్రీ వీరేంద్ర పాటిల్ నిరాకరించారు.

ఏ పరిష్కారమైనా మహాజన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగానే జరగాలని మైసూరు ప్రభుత్వం గట్టిగా అభిప్రాయపడుతున్నది. ప్రధానమంత్రి పంపిన ప్రతిపాదనలు మహాజన్ కమిషన్ సిఫారసుల పరిధిలో ఉన్నదీ లేనిదీ తెలియరాలేదు.

మహారాష్ట్ర పి. సి. సి. కార్యవర్గ నిర్ణయం

బొంబాయి, ఫిబ్రవరి 20: మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై మహారాష్ట్ర—మైసూరు సరిహద్దు వివాదానికి వ్యాయసమ్మతమైన పరిష్కారం కనుగొనబడకపోతే ఈ సమస్యపై పూర్తి, తుది అధికారాన్ని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వసంతరావ్‌దాదాపాటిల్, ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్‌కు ఇవ్వడానికి నిర్ణయిస్తూ తీర్మానించింది.

ఉద్యోగులకు వివాహ బహుమతులు

రాష్ట్రప్రభుత్వ పథకం

హైదరాబాద్, ఫిబ్రవరి 20: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వోద్యోగులకు వారి వివాహాలకు, వారి పిల్లల వివాహాలకు ప్రభుత్వం బహుమతులను ఇస్తుంది. ఇందుకు 1970-71 బడ్జెట్‌లో రు. 6 లక్షలు కేటాయించారు. ఈ పథకం వివరాలు రూపొందిస్తున్నారు.

అస్తిహక్కు రద్దు సమస్య పరిశీలనకు సంఘం ఏర్పాటు

కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:

రాజ్యాంగాన్ని సవరించడం ద్వారా ప్రాథమిక హక్కుల అధ్యాయం నుంచి ఆస్తిహక్కులను తొలగించాలన్న కోరికకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న కొత్తకాంగ్రెస్ పార్లమెంటరిపార్టీ కార్యనిర్వాహక వర్గానికి సూచించారు.

ఈ విషయంపై కార్యనిర్వాహకవర్గం సమావేశంలో జరిగిన విస్తృత చర్చలో జోక్యం చేసుకుంటూ, రాజ్యాంగాన్ని ప్రాథమిక హక్కుల అధ్యాయాన్ని సవరించడానికి పార్లమెంట్ హక్కును పునరుద్ధరించాలని కోరుతూ శ్రీ నాథ్‌పాయ్ ప్రతిపాదించిన బిల్లు లోక్‌సభ ముందున్నదని, నిర్ణయం చేయవలసి ఉన్నదని ఆమె పేర్కొన్నారు.

యంగ్‌టర్క్‌లలో ఒకరయిన శ్రీకృష్ణకాంత్ మాట్లాడుతూ, శ్రీ నాథ్‌పాయ్ బిల్లు ఆమోదించబడితే, సుప్రీంకోర్టు దానిని కొట్టివేయవచ్చునన్న ఆందోళన వ్యక్తం చేశారు. అలా జరిగితే పరిష్కారమేమిటని ఆయన ప్రశ్నించారు.

దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ మాట్లాడుతూ మిగతా 3వ కాలంలో

భారత్ నుండి వ్యాగన్ కొనుగోలు

రష్యా ప్రధాని సుముఖత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: విదేశీ అర్థిక వ్యవహారాల సోవియట్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. స్కచ్‌కోవ్ నిన్న యిచ్చిన భారత విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్‌తో జరిపిన చర్చలలో భారత్‌నుండి వ్యాగన్ల కొనుగోలు విషయమై రష్యా ప్రధాని కోసిగిన్ అత్యంత సుముఖతతో వున్నారని తెలిపారు.

ధరల విషయంలో రెండుదేశాల మధ్య విభేదాలు వున్నప్పటికీ, వీటిని తొలగించటానికి రష్యాకొన్ని ప్రతిపాదనలు చేయగలదని శ్రీ స్కచ్‌కోవ్ తెలిపారు.

భారతదేశంనుండి ఉక్కుసామానులు కొనుగోలు చేయటానికి మాస్కో సుముఖంగా వున్నట్లుకూడ ఆయన తెలిపారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింద పట్టణాలలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక, గురివింద భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను

ఊరు	జిల్లా
చందోలు	— గుంటూరు
నరసన్నపేట	— శ్రీకాకుళం
కామరాజుపేట	— తూర్పుగోదావరి
ముండూరు	— పశ్చిమగోదావరి

సంప్రదించండి. ఆంధ్రపత్రిక.



ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4వ ఫ్లోర్, దిన్‌షాహవాలా రోడ్, బొంబాయి-1 (స్టైయిట్స్)/మద్రాసు

t.s.s. స్టేట్ ఆఫ్ మదాస్

పై నౌక ప్రయాణికులతో, సరుకులతో సింగపూరు, పోర్టుస్టీవెన్‌హామ్ పినాంగుల నుండి ప్రయాణమై, వారం పట్నం తేది 23-2-70 ఉ: 7గంటలకు మద్రాసు రేవునకు తేది 24-2-70 ఉ: 7-00 గంటలకు వచ్చి చేరుకోవును. నౌక రేవు చేరుకొనగానే, ప్రయాణికులు నౌకనుండి దింపివేయబడుదురు. మరియు ప్రయాణికులు నార్తుక్వేలో దింపబడుదురు.

వివరాలకు:

కే పి పి సేక్ మహమ్మద్ కాశర్ & కో
41, లింగిచెట్టివీధి, మద్రాస్-1.
ఫోన్: 25756 తంతి: SHIPINDIA
(5 Lines)

పండగశాల, నాగపట్టము
ఫోన్: 272 తంతి: SHIPINDIA

నిజమైన ప్రజాసేవాసంస్థలుగా పరిషత్తులను నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ జిల్లాపరిషత్ అధ్యక్షుల భేటీలో మంత్రి రామస్వామి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 20: పంచాయితీ రాజ్య సంస్థలు నిజంగా ప్రజలకు సేవా సంస్థలుగా నిర్వహించబడాలని ఇక్కడ ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ జిల్లాపరిషత్ అధ్యక్షుల సభకు అధ్యక్షత వహిస్తూ పంచాయితీరాజ్య శాఖ మంత్రి శ్రీ రోట రామస్వామి ఉద్బోధించారు.

ఈ శాఖ అధికార్లు కొందరు ఇతర రాష్ట్రాలలో పర్యటన చేసి అక్కడ పంచాయితీరాజ్య సంస్థలు ఎలా పనిచేస్తున్నవో పరిశీలించి నివేదికలు సమర్పించవలసిన్నారు. తాముకూడా ఇటీవల మహారాష్ట్ర వెళ్లామనీ, తమ అనుభవాలను, అభిప్రాయాలను కూడా నివేదిస్తామని అన్నారు. ఈ సంస్థలు సమర్థవంతంగా పనిచేసేందుకు ఏమి చర్యలు తీసుకోవాలి అనే విషయమై గత నాలుగు నెలలుగా ఆలోచనలు సాగుతున్నాయన్నారు. పరిషత్తుల అధికార్లు అభిప్రాయాలను, సూచనలను స్వీకరించి తగు రీతిగా నిర్ణయాలు తీసుకోనడానికి వీలుగా ఈ సమావేశం ఏర్పాటు చేశారని వివరించారు.

ఇంజనీరింగ్, విద్య, వెంగళరావు నివేదిక, పట్టాలకి అవసరమైన సవరణలు ఈ సభలో చర్చించబడతాయని ఆయన చెప్పారు.

రెండు రోజుల పాటు జరిగే ఈ సభ నిన్న సాయంత్రం ఇక్కడ జాబ్లీపోలులో జరిగింది. జిల్లాపరిషత్ అధ్యక్షులేగాక మంత్రులుకూడా హాజరయ్యారు.

పంచాయితీరాజ్య పరిపాలన, రోడ్లు, భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఆర్. సత్యనారాయణకూడా పాల్గొన్నారు.

ఈ ముఖ్యమంత్రి శ్రీ జి.వి. నరసింగరావు సభను ప్రారంభించారు.

డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య, శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీ జలగం వెంగళరావు, శ్రీమతి రోడామిస్త్రీ ప్రసంగించారు.

శ్రీమతి రోడామిస్త్రీ తమ ప్రసంగంలో స్త్రీలు, పిల్లల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాన్ని ఎక్కువ శ్రద్ధతో నిర్వహించాలని సూచించారు.

శ్రీ వెంగళరావు తమ ప్రసంగంలో ఈ సంస్థలు ఏర్పడిన నాటినుంచి ఇంతవరకు పరిషత్తులు ఏమి మెరుగుపడలేదన్నారు. జిల్లాపరిషత్ అధ్యక్షులు, సమితి అధ్యక్షులు చాలా నిరుత్సాహంగా ఉన్నారన్నారు. ఈ నిరుత్సాహానికి కారణాలు అన్వేషించి పరిస్థితి మెరుగుపరచాలన్నారు. గ్రామీణ ప్రాంతాల పరిస్థితులు మెరుగుపడడానికి పంచాయితీరాజ్య సంస్థలు తప్ప వేరే ఏమీ లేవని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నమ్మకం ఉన్న

విశ్వభారతి యువజన సంక్షేమ మండలి ఆధ్వర్యంలో రెండు గోదాలపాలుజరిగిన యువజన సంక్షేమ ఉత్సవాలను శ్రీ శాస్త్రి హరిప్రసాద్ ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం. చిత్రంలో భాగ్యశ్రీ శ్రీ అబ్దుల్ షుకూర్ ఉపాధ్యక్షత శ్రీ అబ్దుల్ షుకూర్ ప్రదానం చేశారు

సాంఘిక మార్పులకు వార్తా పత్రికలలో ఇతోధిక ప్రాముఖ్యం

ఢిల్లీ జర్నలిస్టుల యూనియన్‌కు పంపిన సందేశంలో ప్రధాని ఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (పి.టి.ఐ) వార్తాపత్రికలు, సంకుచితమైన రాజకీయాలకన్నా, సాంఘిక మార్పులు, ప్రజలలో సెక్యులర్ దృక్పథాన్ని పెంపొందించడానికి సంబంధించిన సమస్యలకు ఇతోధిక ప్రాముఖ్యం ఇవ్వాలని ప్రధానిశ్రీమతి ఇందిరా గాంధీ నిన్న ఉద్బోధించారు.

ఢిల్లీ జర్నలిస్టుల యూనియన్ 20వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని పంపిన శుభాకాంక్షల సందేశంలో ఇంకా ఈ విధంగా చెప్పారు:-

ప్రజాస్వామ్య వ్యవస్థకు, పత్రికా స్వాతంత్ర్యానికి అవినాభావ సంబంధం ఉన్నది. సాహసోపేతమైన పత్రికలు భారతి స్వాతంత్ర్య పోరాటానికి సముఖంగా తోడ్పడ్డాయి. ఆ స్వాతంత్ర్యాన్ని సంపూర్తి పరచడం, పరిరక్షించడం అన్నిప్రాంతాల, అన్నివర్గాల ప్రజలకు అందచేయడమనే కృషిలో స్వతంత్ర పత్రికలు నిర్వహించవలసిన పాత్ర చాలా ముఖ్యమైనది. మనవార్త పత్రికలు కొన్ని సందర్భాలలో, సంయుక్తమైన సోజన్యవారి రాజకీయాలపట్ల ముఖ్యంగా వ్యతిరేకతతో రాజకీయాల పట్ల అమితమైన శ్రద్ధాసక్తులు ప్రదర్శించటాయనే అభిప్రాయం లేకపోలేదు సాంఘిక మార్పులకు సంబంధించిన సమస్యలపట్ల పత్రికలు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి. ప్రజాబాహుళ్యంలో సహేతుకమైన ఆలోచనా ధోరణిని సెక్యులర్ దృక్పథాన్ని పెంపొందించి మతతత్వం, ప్రాంతీయ దురభిమానం తొలగించడానికి గాను పత్రికలు తమ సాధన సంపత్తిని, పలుకుబడిని ఉపయోగించాలి. సమస్యలను విశాల దృష్టితో పరిశీలించాలని ప్రజలకుబోధించవలసిన బాధ్యత పత్రికలదే అని ప్రధాని చెప్పారు.

ప్రధాని ఇందిరకు నాసర్ లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (పి.టి.ఐ)

పశ్చిమాసియాలో "ఏర్పడుతున్న పరిస్థితి" గురించి యు.ఎ.ఆర్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ముఖ్యమైన సందేశం పంపారు.

పౌర విమానయాన, పర్యాటక వ్యవహారాలశాఖామంత్రి డాక్టర్ కరణ్ సింగ్ ఆధ్వర్యంపై వారంరోజులుభారతి దేశ సందర్శనకు నిన్న ఇక్కడికి వచ్చిన యు.ఎ.ఆర్ రిపబ్లిక్ మంత్రి డాక్టర్ అహ్మద్ ఎల్ కుని ప్రెసిడెంట్ నాసర్ తీసుకువచ్చారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో పదివేల ఎకరాల పంపిణీ

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 20

భూములు లేని పేదలకు భూములు ఇవ్వడానికి సంబంధించిన అత్యవసర కార్యక్రమం క్రింద ఇంతవరకూ మహబూబ్ నగర్ జిల్లాలో పది వేల ఎకరాల భూమిని పంపిణీ చేసారు.

ముమ్మరంగా సాగుతున్న ఈ కార్యక్రమంవల్ల వేలాది పేద ప్రజలకు భూములు లభించాయి.

రెవెన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఇక్బాల్ చంద్ ఇటీవల మహబూబ్ నగర్ సందర్శించినప్పుడు భూముల పంపిణీకి సంబంధించిన అత్యవసర కార్యక్రమం అమలును సమీక్షించారు.

21 మంది హరిజనులతో సహా 109 మంది పేదలకు శ్రీ ఇక్బాల్ చంద్ సతీమణి పట్టాలను పంచిపెట్టారు.

ప్రభుత్వం ఈ జిల్లాకు నిర్ణయించిన లక్ష్యం మేరకు ఈ గాదిలోగా 15000 ఎకరాలను పంచడానికి వివిధ స్థాయిలలో చురుకుగా పని జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ శ్రీ వి. కిషోర్ తెలియజేశారు.

జిల్లాలో భూముల పంపిణీకి జరిగిన ఏర్పాట్ల పట్ల శ్రీ ఇక్బాల్ చంద్ సంతృప్తి వ్యక్తపరిచారు. గ్రామ స్థాయి సంఘాలు సమర్థవంతంగా కృషి చేయగలవని ఆయన ఆశాభావం ప్రకటించారు. ఈ కార్యక్రమం అమలులో ఏవైనా అవరోధాలు సంభవిస్తే, రెవెన్యూబోర్డుకు, ప్రభుత్వానికి తెలియజేయవలసిందనీ, తప్పక తగు చర్యలు గైకొనగలమనీ ఆయన చెప్పారు.

కల్లూరు సుబ్బారావుకు రొద్దంలో సన్మానం

అనంతపురం, ఫిబ్రవరి 20

గ్రంథాన్ని ప్రాణమిత్రునిగా ఎంచి ఎల్లవేళలా గ్రంథపఠనం, గ్రంథసేకరణలో నిమగ్నమై, గ్రంథాలయోద్యమానికి నిరంతరం కృషిచేస్తున్న "పద్మశ్రీ కల్లూరు సుబ్బారావుగారి ఒక పంచారి గ్రంథాలయమని ఇక్కడికి సమీపంలో ఉన్న రొద్దం గ్రామంలోని "డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ పౌర గ్రంథాలయభవన్ ప్రవేశ మహోత్సవ సందర్భంలో ఆయనకు జరిగిన సన్మానసభలో పలువురు వక్తలు పేర్కొన్నారు.

శ్రీ కల్లూరు సుబ్బారావు 1955-1961 కాలంలో రెండు పర్యాయాలు అనంతపురం జిల్లా గ్రంథాలయసంఘాధ్యక్షుడుగా ఎన్నికై జిల్లాలోని అనేక పట్టణాలలో శాఖ గ్రంథాలయాలను ఏర్పాటుచేశారని శాసనసభ, శాసన పరిషత్తు, లోక్‌సభ సభ్యునిగా, జిల్లాకాంగ్రెసు అధ్యక్షునిగా ఉన్నకాలంలో కూడా గ్రంథాలయోద్యమానికి కృషి సల్పారని అనేక గ్రంథాలను అచ్చువేయించి ఎంతోమంది రచయితలను ప్రోత్సాహించారని, "రాయలసీమకళా పరిషత్తు"ను స్థాపించి రాయలసీమలో సాహిత్యాభివృద్ధికి కృషిసల్పారని, నేటికీ తన 78వటమూడా గ్రంథాలయోద్యమం పట్ల ఆసక్తి సడలలేదని. అలాంటి మహనీయుని సన్మానించుట తమకెంతో గర్వకారణమని గ్రంథాలయసంస్థకార్యదర్శి శ్రీ కె.ఎస్. ప్రకాశం తెనసన్మాన పత్రంలో పేర్కొన్నారు.

జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షుడు శ్రీ ఎమ్.ఎల్. నరసింహం అధ్యక్షత వహించారు రొద్దం సర్పంచు శ్రీఎమ్. సత్యనారాయణశెట్టి అతిథులకు స్వాగతం పలికారు జిల్లాకలెక్టరు శ్రీ దిల్ జిత్ అరోరా. గ్రంథాలయ భవనప్రవేశ మహోత్సవాన్ని ప్రారంభించారు. జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీసి.లక్ష్మన్న భవననిర్మాణానికి విరాళమిచ్చిన రొద్దం రామప్పచిత్రపటాన్ని ఆవిష్కరించారు శ్రీమతి నీరాఅరోరా బీదలకు వస్త్రదానం చేశారు. శ్రీ ఎస్. రామనాథశర్మ సాహిత్యోపన్యాసం చేశారు. సమితి అధ్యక్షులు శ్రీ రామచంద్రయ్య పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు పంచారు శ్రీ టి అశ్వత్థప్ప వందన సమర్పణ చేశారు

జనసంఘం ఏర్పాటు చేసేకార్యక్రమాల బహిష్కరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (యు.ఎన్.ఐ)

గత సోమవారం జరిగిన ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో జనసంఘం సభ్యులు రౌడీచర్యలకు పాల్పడి, ప్రతిపక్ష సభ్యుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినారని అందుకు నిరసనగా, సదరు జనసంఘం అధ్యక్షుడు నిన్న జరిగే అన్ని కార్యక్రమాలను ఒక నెల తోజులపాటు బహిష్కరించాలని కార్పొరేషన్‌లోని ప్రతిపక్ష సభ్యులు నిర్ణయించారు.

జనసంఘం కార్యవర్గ సభ్యులు

(ఆంధ్రభూమి విలేకరి)

గుంటూరు, ఫిబ్రవరి 20

రాష్ట్ర భారతీయ జనసంఘ కార్యవర్గ సమావేశం ఇటీవల జరిగింది.

ఈ క్రింది వారిని ప్రాంతీయ కార్యదర్శులుగా నియమించారు

శ్రీ ఎస్ ఎస్ రాజు (తెలంగాణ) విధాన పరిషత్తు సభ్యుడు శ్రీ వి. రామారావు (హైదరాబాదు), శ్రీ టి. రామాచార్యులు (గుంటూరు, నెల్లూరు, రాయలసీమ జిల్లాలు), శ్రీ కె. కృష్ణమోహనరావు, (కృష్ణా, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు).

ఈ క్రింది వారు సంయుక్త కార్యదర్శులుగా నియమితులైనారు.

శ్రీ బి. లక్ష్మణ్ (హైదరాబాద్ నగరం). శ్రీ ఎం సత్యనారాయణరెడ్డి (మెదక్, నిజామాబాద్ జిల్లాలు) శ్రీ ఎల్. రామచంద్రారెడ్డి (పరకాల, కరీంనగర్ జిల్లాలు), శ్రీ ఎ. వీరేంద్ర (నల్గొండ), శ్రీ ఎస్. రంగారావు (చిత్తూరు, కడప జిల్లాలు) శ్రీ సి. వెంకటేశ్వరరావు (కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు), శ్రీ వి. వి. చలపతిరావు (గోదావరి విశాఖపట్నంజిల్లాలు) శ్రీ పి వి రామారావు (ఆదిమ కార్యదర్శి).

మారిషస్ విద్యామంత్రి నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

విజయపురి, ఫిబ్రవరి 20

మారిషస్ ఆంధ్రమహాసభ అధ్యక్షుడు, విద్యాశాఖామంత్రి శ్రీ సిత్ స్వామి ఆయన సతీమణి శ్రీమతి నారాయణమ్మ ఇటీవల నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో పనిచేసిన ఇంజనీర్లను సాంకేతిక నిపుణులను అభినందించారు.

మాలాలో పోలీసు కాల్పులు

మాల్దా, ఫిబ్రవరి 19 (యు.ఎన్ ఐ)

ఇక్కడికి సమీపంలో ఉన్న మానిక్‌చక్ ప్రాంతంలో తెగాదాపడ్డ కమ్యూనిస్టు మార్క్సిస్టు అనుచరులను చెదరగొట్టడానికై పోలీసులు అయిదుసార్లు కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల ఫలితంగా గాయపడ్డ ఇద్దరువ్యక్తులను, వెంటనే హాస్పటల్‌కు తరలించారు.

ఉభయ వర్గాలకు చెందిన వారు లేక్కలేనుగా ఈ తెగాదా ఏర్పడింది.

స్వామి ముక్తానంద ఈనెల 24న నగరానికి రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 20

శ్రీ స్వామి ముక్తానంద పరమహంస ఈ నెల 24వ తేదీన హైదరాబాదుకు వేంచేస్తున్నారు. గురుదేవులు భగవాన్ నిత్యానందస్వామివారి కృపవల్ల వారు సకలసిద్ధిసంపన్నులై ఆత్మసాక్షాత్కారాన్ని పొందారు. మహనీయులైన శ్రీ స్వామివారు మహారాష్ట్రలో (మనేశ్ పురి, వజ్రేశ్వరి పోస్టు, తానాజిల్లా) తమ గురుదేవుల స్మారకార్థం "శ్రీ గురుదేవ" ఆశ్రమాన్ని స్థాపించారు. వేలాది సాధకులకు తమ శక్తి పదదీక్ష ద్వారా వారి కుండలీశక్తిని జాగృతంచేసి అధ్యాత్మిక ఆనందానికి మార్గంచూపుతున్నారు స్వామివారి సన్నిధిలో ఉన్న కొద్ది క్షణాల్లోనే సాధకులు తియ్యటి మరిచే ఆనందాను భూతిని పొందుతుంది.

శ్రీ స్వామివారు నగరంలో ఈ నెల 24 నుండి 28వ తేదీవరకు ఉంటారు. దర్శనాభిలాషులు "శ్రీ ప్రవీణ చంద్ర మోదీ, ముక్తాశ్రమం, (శ్రీ ఎల్. ఎన్. గుప్తా బంగ్లావద్ద) బంజారాహిల్స్, హైదరాబాద్" వారిని సంప్రదించి మరిన్ని వివరాలను పొందవచ్చు.

కొత్తలైసెన్సింగ్ విధానంపట్ల పారిశ్రామికుల అసంతృప్తి

బొంబాయి, ఫిబ్రవరి 20 (పి. టి. ఐ)

భారత ప్రభుత్వం ప్రకటించిన కొత్త లైసెన్సింగ్ విధానం పారిశ్రామిక వర్గాలలో కొందరికి హర్షాన్ని మరికొందరికి బాధను కలిగించినది.

భారీ పారిశ్రామికులు, లఘు పరిశ్రమల నిర్వాహకులుకూడా ప్రభుత్వ విధానంలో లోపాలను ఎత్తి చూపారు.

మహారాష్ట్ర లఘు పారిశ్రామికాభివృద్ధి వ్యవహారాల కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ బి. బి. నెవాల్కర్ "ఉమ్మడి రంగం" అనే రూపాన్ని ప్రభుత్వం గుర్తించినందుకు హర్షాన్ని వ్యక్తపరచారు. ప్రభుత్వ రంగం సమర్థవంతంగా పని చేయనంతకాలం ఉమ్మడి రంగం ఉనికి అవసరమని ఆయన అన్నారు.

అయితే చిన్న పరిశ్రమల రంగానికి ప్రత్యేకించిన జాబితాను మరింతవి సృష్టించి పుండవలసినదని ఆయన అన్నారు కోటీ రూపాయలలోపు పెట్టుబడి అవసరమయే పరిశ్రమలకు లైసెన్సు తీసుకోవలసిన నియమంనుండి మినహాయింపు నిచ్చినందువల్ల అటువంటి పరిశ్రమలకు ఏవైనా లాభం కలుగుతుందా అనే విషయం చేసి చూచినప్పుడుగాని తెలియదని ఆయన అన్నారు.

భారతి వ్యాపారుల మండలి తరఫున శ్రీ ఎస్. పి. గోద్రేజ్ వ్యాఖ్యానిస్తూ దత్త కమిటీ సిఫార్సులపై పారిశ్రామికులు చేసిన విమర్శలను భారతి ప్రభుత్వం అర్థంచేసుకోలేదని అన్నారు.

కోటీరూపాయలవరకు మర్చుయే పరిశ్రమలకులైసెన్సు అవసరంలేకుండాచేసినంతకు స్వాగతప్రయోజనంఏమీఉండదని ఆయన అన్నారు

ఆర్థిక సహాయమిచ్చే సంస్థలకు రుణాలు గా ఇచ్చిన మొత్తాలను ఆ కంపెనీలలో ఈక్విటీ వాటాలుగా హామీ పడడానికి అధికారమివ్వాలన్న నిర్ణయాన్ని అయిన మెచ్చుకున్నారు. ఇలా చేయడంవల్ల పరిశ్రమలపై ఇనుపం సంపాదించడానికి ప్రభుత్వం చేస్తున్న పాడుపనని ఆయన అన్నారు.

వేములవాడ ప్రాంతంలో సిసు వసూళ్ళ నిలిపివేతకు విజ్ఞప్తి

వేములవాడ, ఫిబ్రవరి 20

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా వేములవాడ ప్రాంతంలో రైతులను నిర్బంధిస్తూ రెవెన్యూ అధికారులు సిసు వసూలు చేస్తున్నారని రైతు సంఘ నాయకులు శ్రీ గుమ్మి పుల్లయ్య మరియు ఇటీవల ఒక పత్రికా ప్రకటన చేశారు.

సమితి ప్రాంతంలోని పైరులను పంటలను రోగాలు తగిలి తీవ్ర నష్టం కలిగిందనీ, తిలప్‌మాల్ కొరకు సిరిసిల్ల తహశీల్‌దార్ ఇచ్చిన గడువు తేదీనివయం మే తెలియక గడువు ముగిసిన పిమ్మట అందచేసిన దరఖాస్తులను తోసిపుచ్చారనీ, కాబట్టి ఈ ప్రాంతంలోని రైతులందరికు ప్రభుత్వం వారు తిలప్‌మాలీ ఇవ్వాలనీ, అట్లా జరిగిన పక్షంలో నిధి లేక రైతులు పన్నుల నిరాకరణోద్యమం ప్రారంభించగలరనీ అయిన ప్రకటనలో పేర్కొన్నారు.

శిస్సు వసూళ్ళను నిలుపు చేయించి తిలప్‌మాలీ కొరకు దరఖాస్తులు చేయని పేద రైతులకు కూడా శిస్సు మాఫీ చేయాలని శ్రీ పుల్లయ్య తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈశ్వరీబాయ్‌కి బెదరింపులు

విధానసభలోస్పీకర్‌కు ఫిర్యాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (పి.టి.ఐ)

విధానసభలో తన ప్రకటనలను పునస్కరించుకొని, గుర్తుతెలియని వ్యక్తులెవరో తనను బెదిరించారని నేడు విధానసభలో శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ (రిప) స్పీకర్‌కు ఫిర్యాదు చేసారు.

కౌంటర్ పద్దులను కాగితాలు తీసుకుంటుండగా ఎవరో ఒకవ్యక్తి అక్కడికివచ్చి, "మీరు అసెంబ్లీలోఏమేమో మాట్లాడుతున్నారు. మీ సంగతి దూస్తాను" అని తనతో అన్నారని శ్రీమతి ఈశ్వరీబాయ్ స్పీకర్‌తో చెప్పారు.

ఈవిషయంగురించి కనుక్కుంటానని స్పీకర్ శ్రీ బి. నర్సింగ్‌రావు ఆమెతో చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో కరెన్సీనోట్ల ప్రింటింగ్ ప్రెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (పి టి.ఐ)

మధ్యప్రదేశ్‌కు చెందిన హోషంగాబాద్ ప్రాంతంలో కరెన్సీనోట్లను తయారు చేసే నూతన ప్రింటింగ్ ప్రెస్‌ను నెలకొల్పాలని మంత్రివర్గ నిర్ణయం దృష్ట్యా నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈనాటికి గ్రామీణ ప్రాంత నిలువతియాగ్రహ కరెన్సీ నోటులను ఎంపికు ఉపయోగిస్తారు.

ఆర్థికవ్యవస్థ ఇనుమడించాలి

